# మధురస్మృతులు

అడల్ట్స్ ఓన్లీ!

## పేర ... యు బాలసుబ్రహ్మణ్యం

"వదలండి..." వెనుక న ంచి కౌగిలించుకున్న భర్తను విదిలించి కసిరినట్టు ల న్నది మాలతి.

ఆ విదిలింపుకు బెడ్‌పై రెం ు పొర్లింపులు దొర్లాడు మాలతి భర్త చక్రధర్. ఆమె అటు ిరిగి ముడుచుకుని పడుకుంది.

చక్రధర్ పట్టువదలని విక్రమార్కుని "మాలా! ఓ మాలా! నీ మెడలో నా వరమాల. పాడెద నీకు జోల అని పాడుతూ ఆమె లేలేత నడుముపై చెయ్యేసాడు.

"చెయ్యి తియ్యండి" మాలతి గొంతు రిక్వెస్ట్ ...యు
డంలేదు. అసహనం ప్రదర్శిస్తూ అంది.

మాలతి కోపం పోవాలంటే ఏం చేయాలో అర్థ ...ని
చక్రధర్ ఆమె పాదాలు పట్టుకుని "అరె! శోభనం ర ...నీ
కాళ్ళకు తొడిగింది వెండిగజ్జెలు కదా! ఇదేంటి సంవ ...రం
కాకుండానే బంగారమయిపోయాయి. అయస్కాం ...కి
అతుక్కున్న ఇనుప ముక్కకు దాని స్వభావం వచ్చిన ... ఈ బంగారు కాళ్ళను కౌగలించుకున్న
వెండి గజ్జెలు బంగారమయిపోలేదు కదా!" అన్నాడ...

మాలతి కోపంతో బలంగా కాళ్ళు విసిరింది.

చక్రధర్ కిందపడ్డాడు.

"మాలా! నీకో విషయం తెలుసా! సత్యభామ ...ాడా కృష్ణుడ్ని ఇలాగే
తన్నింది. ఆమె తన్నిన ఫోర్స్‌కు కృష్ణుని తలపైను ... కిరీటం మూడడుగుల
దూరంలో పడిందట. ఇప్పుడు నా తలపై కిరీటమే వు ...వుంటే ఖచ్చితంగా పద
డుగుల అవతల పడేది. నీ పేరు గ్యారంటీగా గిన్నీ ...బుక్‌లోకి ఎక్కేదే కానీ
కిరీటం లేదే?"

"నా మనసేం బాగాలేదు. నన్ను విసిగించకండి.
చక్రధర్ భార్య పక్కలోనికి వచ్చి చెవిలో నోరుపెట్...
"అంటే క్యాసెట్ బాగుందనా-అర్థం" అని గ... ...సలా
డాడు.

"ఛీ..మీకసలు?" అని వాక్యం పూర్తి చేయకనే ...డ్‌షీట్,
పిల్లో తీసుకుని పెరట్లో వున్న మంచంపై వాలిపోయిం...

చక్రధర్ ఆమె వెనుకనే పెరట్లోకి వెళ్లి "ఆ! నాక ...ు బుద్ధి
లేదంటావ్? ఈ క్యాసెట్ మన మొదటి రాత్రిదే కదా! ...పి జ్ఞాప
కాల ఈ పరంపరను నీకు ఫస్ట్ యానివర్శరీకి గిఫ్ట్‌గ ...వ్వాలని
దాచి పెట్టి ఇప్పుడు చూపిస్తున్నా! అందుకే అంత ...పమా?"
అన్నాడు.

"కోపం కాక. అయినా మిమ్మల్ని అని ఏం ప్ ...యోజనం?
ముఖాన ఎర్రబొట్టు చూసి చాలా బుద్ధిమంతుడని మి ...ల్ని చేసు
కున్నాను చూడు నాది తప్పు. నాకు తెలియకుండ ... మొదటి
రాత్రి తతంగాన్నంతా వీడియో తీసింది చాలక తీపి జ ... కాలు
అనడానికి మీకు సిగ్గులేదు. అయినా మీకు నిజంగ ... మన
తీపి జ్ఞాపకాలే గుర్తుంటే పెళ్ళి చూపుల రోజున జర ...ు ఆ
స్వీట్ ఇన్సిడెంట్‌ని గుర్తు చేయక ఈ దరిద్రపు క్యా ...సెను చూపి
స్తారా? మధురస్మృతులు మన మనసుల్లో ముద్ర ...పోవాలిగానీ ఇలా
వీడియో క్యాసెట్లలో కాదండీ" అని అటు తిరిగి ...ుకుని పూర్తిగా
దుప్పటి కప్పేసుకుంది మాలతి.

"పెళ్లిచూపుల రోజున స్వీట్ ఇన్సిడెంటా?" ...ు గతం
తాలూకు రీలును రివర్స్ చేసాడు చక్రధర్.

★★★

చక్రధర్ వీడియో కెమెరామెన్.

అతను తన పదిహేనో సంవత్సరం నుండి వీడియో షాపులలో పనిచేసి కెమెరామెన్‌గా ప్రావీణ్యం సంపాదించాడు. ఇరవయ్యో ఏట సొంతంగా ఒక వీడియో షాపు ఆరంభించాడు. ఇరవై రెండు రాగానే పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకుని మాలతిని గురించి ఎవరో చెప్తే విని పెళ్ళి చూపులకు వాళ్ళ పల్లెకు వెళ్లాడు.

పెళ్ళిచూపులు హాలులో ఏర్పాటు చేసారు. చక్రధర్ సోఫాలో తలవంచుకుని కూర్చున్నాడు.

మాలతి రకరకాల స్వీట్లున్న స్టీలు ట్రేను అతని ముందున్న టీపాయ్‌పై పెట్టి ఎదురుగా పరచివున్న చాపపై కూర్చుంది.

చక్రధర్ తలపైకెత్తి మాలతిని చూసాడు.

ఆమె స్టీల్ ట్రే వైపు చూసి తీసుకోమన్నట్లు కనులతోనే సైగ చేసింది. చక్రధర్ ఆమెను చూస్తూనే తట్టలో చేయి పెట్టాడు.

రవ్వలడ్డు చేతికి వచ్చింది.

పాలు, నెయ్యి, పంచదారతో కాక ఆకాశంలో వెన్నెలను, మనసులోని తియ్యదనాన్ని కూరి తయారు చేసినట్లుంది.


రవ్వలడ్డే కాదు ఆమె ముఖవర్చస్సు కూడా.

రెండోసారి మైసూరుపాకు అందుకున్నాడు.

అతని కెమెరా కళ్ళు మాలతి ముఖం నుంచి కొద్దిగా టిల్‌డౌన్ అయ్యాయి. మెడ వాటితోనే నిర్మించినట్లుంది.

మూడోసారి చేతికి తగిలింది లడ్డు.

అవి పట్టుకోగానే అతని చూపు ఎక్కడ నిలుస్తుందో తెలుసుకున్న ఆమె పైట సవరించుకుంది. సిగ్గుతో తల వంచుకుంది.



''మాలతీ! అబ్బాయికి కాఫీ తీసుకురామ్మా!'' చెప్పా తండ్రి.

ఆమె వంటింట్లోకి వెళ్లింది.

''ఏం బాబూ! అమ్మాయి నీకు నచ్చినట్టేనా?'' మెల్ల అడిగాడు పక్కనున్న పంతులు.

''ఆ...నచ్చినట్లే కాకపోతే...'' అంటూ నసిగాడు.

''తనకేంతక్కువని ఆ నసగడం?'' అనుకుంది తల చాటునుండి వింటున్న మాలతి.

''ఫర్వాలేదు చెప్పు బాబూ!'' అడిగాడు పంతులు.

''ఆమెతో నేను ఒంటరిగా మాట్లాడాలి.''

''చూడు బాబూ! మేమంతా తల్లిదండ్రులు చూసి చ్చిన అమ్మాయితో పెళ్లి పీటలపై కూర్చున్నాం. కాలం మారిందని ఇప్పుడు అమ్మాయిని చ ంచాము. అంతేగానీ ఒంటరిగా మాట్లాడేటంత సంస్కృతి ఇంకా మా పల్లెల్లో రాలేదు. ్మాయిని నువ్వేమయినా అడగా లంటే మా ముందే అడుగు. లేదంటే ఇంటికెళ్లి అమ్మా ంద నీ అభిప్రాయం తెలియప రచు. నచ్చితే కట్న కానుకల విషయం మాట్లాడుకుని ము ర్తాలు పెట్టిస్తాం. లేదంటే మరొక సంబంధం చూసుకుంటాం'' ఖండితంగా చెప్పేసాడు మ తి తండ్రి రామనాథం.

''ఓహో! ఇదా ఈ పట్నం బాబు కోరికా?'' అనుకు ఫీ తెచ్చి ఇచ్చింది మాలతి. కాఫీ తాగి బయలుదేరాడు చక్రధర్.

సాయంసంధ్య వెళుతూ ఆకాశానికి కాటుక అద్ది తోంది. రెప్పల నుండి విడివడ్డ ఒంటికన్నువలె చిన్నగా తనలో శక్తిని నింపుకుని భూమిని ె లిస్తున్నాడు చంద్రుడు.

చక్రధర్ గ్రామ పొలిమేర దాటి మామిడి తోపులోనికి ్టప్పటికి వెన్నెల చెట్లపైన వాలి పోయి కింద చీకటిని మిగిల్చింది. తొందరగా రోడ్డు చేరుకో ని పరుగులాంటి నడకతో వెడు తుంటే ఒక ఆకారం ఎదురొస్తోంది. ఆ ఆకారాన్ని చూసి ంతో ఆగిపోయాడు.

''ఎవరు?'' అన్నాడు.

''మాలతీ!'' అని మెల్లగా అంది.

''ఎలా వచ్చావ్?''

''అడ్డదారిలో పరుగెత్తుకొచ్చా! తమరు నాతో ఏకాంత ా మాట్లాడాలన్నారుకదా. అలా అడగ్గానే ఒప్పుకోవడానికి మా నాన్న మీలా కంప్యూటర్ ుగం మనిషికాదు. అందుకనే గుడికి వెళ్ళొస్తానని చెప్పి ఇలా వచ్చా. విషయం ఏమి చెప్పండి. తొందరగా ఇంటికి వెళ్లాలి.''

''ప్రొద్దుపోయాక ఒంటరిగా ఇలా ఇక్కడికి వచ్చావు నేను ఏమైనా చేస్తే?''

''మా గ్రామంలోకొచ్చి మా పొలిమేరల్లో ఏమైనా చేసే ధైర్యం మీకు వుందా? అయినా మీరు అంత చెడ్డవారు కాదులెండి!''

''అలా అని ఎలా అనుకుంటున్నావు?''

''నెల క్రితం నెల్లూరుకి మా స్నేహితురాలి పెళ్లికి వచ్చాను. అక్కడ పెళ్లికుమారుడి తరపున వీడియో తీస్తున్న మీ వాలకం అంతా గమనించానులే.

''అంటే నేను నీకు ముందే తెలుసునన్నమాట. ఇంతకీ ఏం గమనించావ్?''

''ఓ అమ్మాయి ఏదో ఒక సాకుతో మీకు చేరువగా మసలడం, మీరు ఆమెనుంచి తప్పించుకోవడం, తర్వాత ఆమె కనిపించకుండా పోవడం, మీరు రిలీఫ్‌గా ఉండడం...''

''అంటే ఆల్‌రెడీ శీల పరీక్షలో నేను నెగ్గానన్న మాట!''

''చెప్పానుకదా. నాట్ బ్యాడ్ అని. ఇంతకీ ఆ అమ్మాయి మళ్లీ కనబడకుండా పోవడానికి ఏం మంత్రం వేసారు?''

''మంత్రాలు తంత్రాలు కాదు కొన్ని పెళ్లిళ్ళల్లో ఇలాంటి క్యారెక్టర్లు తగులుతుంటే వదిలించుకోవడానికి సుదీర్ఘ కాలంలో నేను కనిపెట్టిన మందు నాకు పెళ్లి సెటి లైపోయిందని చెప్పడం. అదీ విషయం. ఆ...ఇక నువ్వు నన్ను అర్థం చేసుకుని ఇంట్లో చెప్పకుండా ఇలా వచ్చినం దుకు థాంక్స్.''

''ఫర్వాలేదులెండి.''

''ఇక విషయానికొస్తే నేను మీకో పరీక్ష పెడతాను.''

''పరీక్షా?'' ఆశ్చర్యపోయింది మాలతి.

''మీకు నచ్చిన దేవుడు రాముడా? కృష్ణుడా?''

''కృష్ణుడు.''

''ఏకపత్నీవ్రతుడైన రాముడుకదా స్త్రీల ఆరాధ్య దైవం. నువ్వేంటి కృష్ణుడంటావ్?''

''రాముడు ఏకపత్నీవ్రతుడే అయితే అనుమానించి అడవులకు పంపిన రాముని ఆరాధించి సీతలా అగ్నిప్రవేశం చేసేంత గొప్పదాన్ని కాదు. ఇక కృష్ణుని విషయానికి వస్తే అతనికి ఎనిమిదిమంది భార్యలున్నా ఆడదాన్ని అనుమానించని గొప్ప గుణం అతనిలో వుంది.''

''నీ సమాధానం నాకు చాలా బాగా నచ్చింది. నేను ఇంటికి వెళ్లి తొందరగా ముహూర్తాలు పెట్టించమని మా పెద్దల్ని పంపుతాను. సరేనా?''

మాలతి సిగ్గుతో తలొంచుకుంది.

''మౌనం అంగీకారమేనా?''

''మీకు నేను నచ్చాను. మరి మీ తల్లిదండ్రులకు నా కట్నం నచ్చొద్దూ!''

''నీకు ఆ భయం అక్కరలేదులే. మా తల్లిదండ్రులది లవ్ మేరేజ్. వారికి కట్నం అంటే గిట్టదు.''

''కట్నమంటే గిట్టదని ఓ నలభై సవర్ల బంగారమడిగితే?'' కొంటెగా అన్నది మాలతి.

చక్రధర్ మాలతిని చెయ్యి పట్టి లాగి తన బాహువుల్లో బంధించి ''నలభై కేజీల ఈ బంగారం ముందు నలభై సవర్లకు ఆశ పడితే పిచ్చోడంటారు'' అన్నాడు.

ఆమె అతన్ని విదిలించుకుని వెళ్లొస్తానన్నట్లు చేయి వూపి జింకపిల్లలా రెండడుగులు ముందుకేసింది. అటుగా వెళ్తున్న రెండు పాముల్ని చూసి భయంతో కెవ్వున కేకేసి వెనక్కి ఒక్క గెంతులో చక్రధర్ గుండెలపై వాలి గట్టిగా కౌగలించుకుంది.

చక్రధర్‌కు మొదటిసారిగా స్త్రీ స్పర్శ తగలగానే శరీరంలోని రక్తం ఉడుకెక్కి వేగంగా ప్రవహించసాగింది. మాలతి తలను తన చేతుల్లోకి తీసుకుని ఆమె కళ్లల్లో కళ్ళు పెట్టి చూసాడు. ఆమె మంత్రించిన నీళ్ళు చల్లిన బొమ్మలా వుండిపోయింది. అతని నిగ్రహ శక్తి కోల్పోయాడు. ఆమెను రెండు చేతులపై తీసుకుని పక్కనున్న గడ్డిమేటపై పడుకోబెట్టాడు. మెల్లగా ముఖంపై వాలి ఆమె అధరాలతో తన అధరాలను గాఢంగా జత కలిపాడు.

చిన్నప్పుడు పెద్దవాళ్ళు ముద్దు పెడితే 'ఛీ! ఎంగిలి' అనే మాలతి మొదటిసారి పంచామృతాన్ని రుచి చూసింది. ప్రథమ సంగమ కాంక్షతో ఆమె దేహంలో అతని అధరాలు అచ్చొద్దని చోటు అంగుళమైనా లేదు.

శరీరం వొంపులకి లొంగిపోయి సగం శరీరాన్ని బయటకి వదిలేసింది చీర. ఆమె కూడా తనపై వాలిన అతని నుదుటిపై మొదటిసారి ముద్దు పెట్టింది.

మధురమైన ఆ రసానుభూతి వారిరువురి మదిలో తీపి జ్ఞాపకంగా నిలిచిపోయింది.

★★★

గతం నుంచి వర్తమానానికి వచ్చిన చక్రధర్ ''యస్ అవే మధుర స్మృతులంటే. ఇది మాత్రం కాదు'' అని గట్టిగా బయటకే అనుకున్నాడు. నిద్ర నటిస్తున్న మాలతి అతని మాటలను, చేష్టలను గమనిస్తూనే ఉంది.

చక్రధర్ ఆ క్యాసెట్‌ను వీడియో క్యాసెట్ ప్లేయర్‌లో నుండి తీసి అందులోని టేప్‌ను బయటకు లాగి అగ్గిపుల్ల గీచి అంటించి పశ్చాత్తాపంతో పెరట్లో మాలతి వద్దకు వచ్చాడు.

మాలతి భర్తను మనసులోనే అభినందించుకుని చటుక్కున పక్కలోనికి లాక్కుంది. ఇదంతా గమనిస్తున్న చంద్రుడు ఇక జరగబోయే కార్యాన్ని చూడలేక బుడుక్కున మబ్బుల్లోనికి దూరాడు. ★



# వయాగ్రా బిస్కట్స్

సెక్స్ సుఖం కోసం ర్లాడిపోయే శృంగార ుషులు మొదట్లో అంగ భనల కోసం ఇంజెక్షన్లు వాళ్ళు. ఆ తర్వాత మరి కొంత కాలం పోయాక స్ప్రే వాడటం మొదలయ్యింది. ఇటీవలికాలంలో ప్రపంచాన్ని కుదిపే అద్భుతం వయాగ్రా.

వయాగ్రా కోసం వివిధ దేశాల్లోని పురుషులు వయస్సుతో సంబంధం ండా ఎగబడ్డారు. కోట్లాది రూపాయల వ్యాపారంగా వయాగ్రా టాబ్లెట్స్ తరించాయి. దొంగతనంగా ఓ దేశం నుంచి ఇంకో దేశానికి వయాగ్రా ంగ్ కూడా మొదలయ్యింది. ప్రస్తుతం లేటెస్ట్‌గా వయాగ్రాకు సంబంధం డెవలప్‌మెంట్ ఏమిటంటే వయాగ్రాను పిల్స్ రూపంతోపాటుగా యాగ్రా బిస్కట్స్'ను ప్రవేశపెట్టారు. పిల్స్ రూపంలో మింగటానికి ఇష్టపడని హాయిగా 'వయాగ్రా బిస్కట్స్' తిన్న గంట తర్వాత 'మదన యుద్ధానికి' అయిపోవచ్చు. ఇంతకీ మీరు వయాగ్రా బిస్కట్స్ టేస్ట్ చేసారా! లేదా?

–ఆదెళ్ళ